సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యం

- గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా సీఎం జగనన్న పాలన
- పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


కునుకుంట్లలో భూ పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ఇస్రానాయక్ తండాలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అవుకు: పేదల సంక్షేమం, అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకొని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామ సచివాలయ పరిధిలో రూ.99.24లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కునుకుంట్లలో రూ.23.94 లక్షలతో నిర్మించిన ఆర్బీకే, రూ.24.8 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్, మన్నేనాయక్ తండాలో రూ.22.6లక్షలతో, మర్రికుంట తండాలో రూ.17.9లక్షలతో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకలను, ఇస్రానాయక్ తండాలో రూ.10లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలోనే పాలన తీసుకువస్తే ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమంతో పాటు, గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని నమ్మి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని గుర్తు చేశారు. మన ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రామ,వార్డు సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను చూసి నేడు దేశంలో ఎన్నో రాష్ట్రాలు అనుసరించే స్థాయికి తీసుకువచ్చామన్నారు. మంచి చేశామని నమ్మితేనే మాకు ఓటు వేయాలని కోరారు. టీడీపీ అధినేత బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ అంటూ తిరుగుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న బీసీ జనార్ధన్ రెడ్డి ఇస్రానాయక్ తండా, మన్నేనాయక్ తండా ప్రజలకు కడుపులో ఉన్న నీరు కదలకుండా మీ ఇటళ్లకు చేరుకునేలా రోడ్డు వేయిస్తానని చెప్పి మోసం చేసిన తీరును గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం కునుకుంట్ల గ్రామ సచివాలయ పరిధిలోని పేదలు 98మందికి భూ పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పోతుల ప్రసాద్ బాబు, వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్, ఏఓ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూస్ ఏఈ కరిముల్లా, డాక్టర్లు వినోద్ కుమార్, యమున, ఎంపీటీసీ ప్రత్యూష, మన్నేనాయక్ తండా సర్పంచ్ లక్ష్మిభాయి, నాయకులు పురుషోత్తం నాయుడు, లక్మానాయక్ రాముడు నాయక్, కంబగిరి రాముడు మద్దిలేటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తండాల రూపురేఖలు మార్చాం...

ఇస్రానాయక్ తండా, మన్నేనాయక్తండా, మర్రికుంటతండాలను గతంలో ఎన్నడూలేనివిధంగా అభివృద్ధి చేసి రూపురేఖలను మార్చామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గత టీడీపీ హయాంలో మూడు తండాలకు కలిపి కేవలం 7 బిల్డింగ్‌లు మంజూరై, ఒక్క రూపాయి చొప్పున ఏడు రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారని గుర్తు చేసిన ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఈ గ్రామాలకు 75 బిల్డింగ్‌లు మంజూరు చేశామని, పూర్తిగా నగదు నేరుగా బ్యాంక్ల ఖాతాల్లో జమ అయ్యిందని తెలిపారు. కునుకంట్ల నుంచి మన్నేనాయక్తండా మీదుగా ఇస్రానాయక్ తండా వరకు బీటీ రోడ్డు వేయించామన్నారు. ఇస్రానాయక్ తండాలో సీసీ రోడ్లు, శుద్ధజల కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మన్నేనాయక్తండాలో జల్‌జీవన్ కింద ఓహెచ్ఆర్‌ను నిర్మించి పైప్ లైన్‌లను ఏర్పాటు చేసి ఇంటింటికీ తాగునీటిని అందించామన్నారు. అలాగే మర్రికుంట తండాలో తాగునీటి కష్టాలను తీర్చేందుకు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మించామని తెలిపారు. వర్షాలు లేనందున తాగునీటి సమస్య ఏర్పడిందని ఇస్రానాయక్ తండా వాసులు ఎమ్మెల్యే దృష్టికి తేగా బోర్ వేయిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీని గెలిపించాలని, తండాల రహదారులకు ఇరువైపుల ఉన్న కొండ భూములను అస్సైన్డ్ భూములుగా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.

నేడు కార్యకర్తలతో ఎమ్మెల్యే కాటసాని సమావేశం

కొలిమిగుండ్ల: బనగానపల్లె పట్టణంలోని ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఈనెల 4న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం కొలిమిగుండ్లలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహిస్తున్నారని పార్టీ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరవుతారని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లు, గృహసారథులు, అనుబంధ సంఘాల నాయకులు సమావేశానికి తప్పక రావాలని కోరారు.

నేడు సంజామలకు ఎమ్మెల్యే కాటసాని రాక

సంజామల: మండల కేంద్రం సంజామలకు శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 4న బనగానపల్లెకు రానున్న నేపథ్యంలో సంజామల మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో ఎమ్మెల్యే సమావేశం కానున్నారు. ఉద యం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘాల నాయకుల హాజరుకావాలని వారు సూచించారు.

క్లుప్తంగా

భక్తులతో పోటెత్తిన ఉసేన్ స్వామి దర్గా


ఉసేన్‌స్వామికి ఫాతెహాలు సమర్పిస్తున్న భక్తులు

కోవెలకుంట్ల: మండలంలోని రేవనూరు గ్రామంలో వెలసిన ఉసేన్‌స్వామి దర్గాకు గురువారం భక్తులు పోటెత్తారు. మార్చి రెండవ వారం నుంచి రంజాన్ నెల ప్రారంభం కానున్న నేపథ్యంలో దర్గా భక్తులతో కిటకిటలాడింది. జిల్లాతోపాటు కర్నూలు, వైఎస్సార్, అనంతపురం జిల్లాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్గాను దర్శించుకున్నారు. జెండాలు, పూలదట్టీలను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు.

సీఐగా బాధ్యతలు స్వీకరించిన గంటా సుబ్బారావు



బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పీఎస్ సీఐగా గంటా సుబ్బారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కడప జిల్లా ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ సీఐ విధులు నిర్వహిస్తూ ఇంటివల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సీఐ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు. సీఐని పోలీసులు సిబ్బంది, పలువురు పట్టణ ప్రముఖులు కలిసి అభినందనలు తెలిపారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట


ధ్వజస్తంభాన్ని ప్రతిష్టిస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: పట్టణంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత పాండురంగ విఠలేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధ్వజస్తంభ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, సుదర్శనాచార్యులు, వెల్లాల సతీష్‌శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజ, యంత్ర అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం నాయకుడు కానాల రవీంద్రనాథరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంతాపం

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని కొండపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకుడు మెకానికి సయ్యద్ హుస్సేన్ తల్లి ఖైరూన్‌బీ(59) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సయ్యద్ హుస్సేన్ ఇంటికి వెళ్లి ఖైరూన్‌బీ మృతదేహంపై పూలమాలవేసి సంతాపం తెలిపారు. సయ్యద్‌హుస్సేన్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో షేక్‌ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్ తదితరులు పాల్గొన్నారు.

అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : బనగానపల్లె క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వ్యాపారులు ఐకమత్యంగా ఉంటూ వ్యాపారులు చేసుకోవాలన్నారు. యాగంటిపల్లె రహదారిలో అసోసియేషన్ ఐదు సెంట్లు కేటాయించిన ఎమ్మెల్యే కాటసానికి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ఎంపీడీఓ శివరామయ్య క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా రవికుమార్, జి వేనుగోపాల్ నూకల వెంకటసుబ్బయ్య, శ్రీరామ సుబ్రహ్మణ్యం, నూకలవిజయకుమార్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్‌ఫైజ్ పాల్గొన్నారు.

నేడు ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని రెండవ గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవా రం రెండవ విడత ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఈఓ గోపినాథ్ తెలిపారు. వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లు వివిధ జబ్బులకు సంబంధించి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవస రం మేరకు ఉచితంగా మందులు కూడా అందజేస్తారని, సచివాలయ పరిధిలోని ఆయా కాలనీల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గోరుకల్లు రిజర్వాయర్ నుంచి ఇంటింటికీ తాగునీరు


సమావేశంలో మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి

- 4వ తేదీ నుంచి బేతంచెర్ల పట్టణానికి సరఫరా
- నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి
- మంత్రి బుగ్గనకు కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్లు

బేతంచెర్ల: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో రూ. 351 కోట్లతో చేపట్టిన వాటర్ గ్రిడ్ పథకం ద్వారా గోరుకల్లు రిజర్వాయర్ నుంచి బేతంచెర్ల పట్టణానికి మొదటి విడతగా మార్చి 4వ తేదీన తాగునీటి సరఫరాను ప్రారంభిస్తామని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో కౌన్సిల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ అధ్యక్షతన కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా చలం రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల మూలంగా భూగర్భజలాలు ఇంకిపోయి తాగునీటి సమస్య తీవ్రతరమైందన్నారు.మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ముందుచూపుతో నియోజకవర్గంలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ నెల 3వ తేదిన ఆదివారం పట్టణంలో కృష్ణమ్మ జలాలకు గంగమ్మ పూజ నిర్వహించి, 4న కాలనీలకు సరఫరా ప్రారంభిస్తామన్నారు. గంగమ్మ పూజకు కౌన్సిలర్స్‌తో పాటు మహిళలు పెద్ద ఎత్తున్న హాజరు కావాలన్నారు. గతంలో టీడీపీ నాయకులు అవుకు రిజర్వాయర్ నుంచి తాగునీరు తెస్తామని ప్రచార అర్భాటం చేశారేతప్పా చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. మోడల్ నియోజవకర్గం డోన్‌ను తీర్చిదిద్దడంతోపాటు శాశ్వతంగా తాగునీటి సమస్యకు పరిష్కారం చూపి మంత్రి బుగ్గనకు పట్టణ ప్రజల తరపున చైర్మన్‌తోపాటు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కాలనీలో నూతనంగా మంజూరైన అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను కమిషనర్ రమేష్ బాబు వెల్లడించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్లు నాగ వెంకటేశ్వర్లు, పర్వీన్, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, ఇబ్రహీమ్ ఎల్లయ్య, కోట్ల మధు సూదన్, సునీల్, నాగజ్యోతి, శకుంతల, అబీదా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ల పాత్ర కీలకం


వలంటీర్లను సత్కరిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ల పాత్ర కీలకం అని జెడ్పీటీసీ శివలక్ష్మి, గ్రామ సర్పంచ్ తిమ్మయ్య, ఎంపీటీసీ మధు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముద్దవరంలో పంచాయతీ కార్యదర్శి స్వామి నాయక్, గ్రామ నాయకులు బుగ్గన కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. వలంటీర్లను శాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములమ్మ, వార్డు మెంబర్ మునిస్వామి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ జలకళ పంప్ సెట్ల పంపిణీ


రైతులకు పంప్‌సెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని పొదుపు భవనంలో గురువారం వైఎస్సార్ జలకళ కింద 35 మంది రైతులకు పంప్‌సెట్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అందజేశారు. ఏపీడీ శ్రీవిద్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ వైఎస్సార్ జలకళ పథకం చిన్నసన్నకారు రైతులకు వరంలాంటిదన్నారు. రైతులకు ఉచిత బోరుతో పాటు విద్యుత్ కనెక్షన్, మోటార్‌ను కూడ ప్రభుత్వమే అందజేస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పీడీ రామచంద్రా రెడ్డి, ఏపీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

మండలంలోని జిల్లెల్ల గ్రామంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, కోవెలకుంట్ల మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బీవీ నాగార్జునరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శంకర్‌రెడ్డి, శివరామిరెడ్డి బాలతిమ్మయ్య, భాస్కర్‌రెడ్డి, మద్దిలేటిస్వామి, రామచంద్రుడు, అవ్వ వెంకట సుబ్బారెడ్డి, అవ్వ కుళ్లాయి రెడ్డి, అవ్వ నాగార్జునరెడ్డి, గడ్డం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారం


వలంటీర్లను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని ఒకటవ సచివాలయంలో గురువారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. సేవామిత్రకు ఎంపికైన 28 మంది వలంటీర్లను మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, ఈఓ గోపినాథ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి హరికృష్ణ, డిజిటల్ అసిస్టెంట్ సురేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ కోడూరు సురేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ హారిక, మహిళా పోలీస్ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ జయచంద్ర

కోవెలకుంట్ల: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని కోవెలకుంట్ల సీఐ జయచంద్ర హెచ్చరించారు. గురువారం సాయంత్రం మండలంలోని రేవనూరులో శాంతిభద్రతలపై ప్రజలకు ఎస్ఐ రాంమోహన్‌రెడ్డితో కలిసి సీఐ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అలజడులు, గొడవలు సృష్టిస్తే ఎంతటి వారిపైనైనా ఉపేక్షించమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

బనగానపల్లె రూరల్ : ఇంటర్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల చీఫ్ ఆఫీసర్లు ఏర్పాట్లు పూర్తి చేశారు. బనగానపల్లె పట్టణంలో ప్రభుత్వ, కేజీఆర్, ఎస్వీ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కేంద్రాల్లో మొత్తం 1129 మంది విద్యార్థినీ,విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి 624 మంది, రెండవ సంవత్సరం 505 మంది విద్యార్థులు హాజరు కానున్నారని పరీక్ష కేంద్రాల చీఫ్ ఆఫీసర్లు షాలిహాబేగం , సీఎస్ తిరుపతయ్య, చంద్రహాస్‌రెడ్డి తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని అయితే విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి రావాలని సూచించారు. పరీక్ష కేంద్రాల సమీపాన 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

బేతంచెర్ల: పట్టణంలోని పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాల, రీడ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాలలో 225 మంది, రీడ్ జూనియర్ కళాశాలలో 200 మంది విద్యార్థులు హాజరవుతారని పరీక్షల చీఫ్ సూపరిండెంట్ ప్రభాకర్ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని చింతలాయిపల్లెలో రామ్‌కో సిమెంట్ సామాజిక బాధ్యత కింద గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కంపెనీకి చెందిన వైద్యులు రోగులకు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరం మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా కంపెనీ చుట్టు పక్కల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు.

అదృశ్యమైన తల్లీ,కూతుళ్లు క్షేమం

కొలిమిగుండ్ల: ఇద్దరు పిల్లలతో వారం క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన తల్లిని పోలీసులు గురువారం క్షేమంగా తీసుకొచ్చారు. హెడ్‌కానిస్టేబుల్ నరసింహులు తెలిపిన వివరాలిలా ఉన్నా యి. అవుకు మండలం రామాపురానికి చెందిన పరదేశి టెండూల్కర్ జీవనోపాధి నిమిత్తం రెండు నెలల క్రితం కుటుంబంతో కొలిమిగుండ్లకు వచ్చా డు. కుటుంబ సమస్యల నేపథ్యంలో టెండూల్కర్ భార్య చంద్రకళ అంగడికి వెళ్తున్నానని చెప్పి పిల్లలతో బయటకు వచ్చింది. చుట్టు పక్కల బంధువు ల ఊర్లలో ఆరా తీసినా ఆమెకి తెలయలేదు. చంద్రకళ తల్లి చిన్న వెంకటమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఉండడంతో పోలీసులు అక్కడికి వెళ్లి తల్లీ కూతుళ్లను కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

శుభ కార్యం

డోన్ : వైఎస్సార్‌సీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ కోట్రికె హరికిషన్, మాజీ కౌన్సిలర్ కోట్రికె పద్మజ దంపతుల కుమార్తె సాయివెంకట మహతి, మణితేజస్ వివాహ వేడుకలకు గురువారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి ఈ శుభ కార్యానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. బేతంచెర్ల రోడ్డులోని రంగ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలకు రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నకేశవయ్యగౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పోస్టు ప్రసాద్, దినేష్ గౌడ్, ఆర్ఈ రాజవర్ధన్, కౌన్సిలర్లు, నాయకులు హాజరయ్యారు.

సన్మానం

డోన్ రూరల్ : గొర్రెల పెంపకం దారుల శిక్షణ ఉప సంచాలకులు డాక్టర్ పి శాంతయ్య పదవీ విరమణ సందర్భంగా గురువారం ఆయనను శిక్షణ కేంద్రంలో ఘనంగా సన్మానించారు. డోన్ ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, డాక్టర్లు హరీష్, హుసేన్‌బాషా, భాను, సిబ్బంది శాంతయ్య శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

డోన్ రూరల్ : పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవనం నందు గురువారం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎంఈఓ-2 రాజేశ్వరి పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆమెకు ఎంఈఓ ప్రభాకర్‌తోపాటు ఉపాధ్యాయులు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

ఆధునిక కూరగాయల మార్కెట్‌ను పరిశీలించిన చైర్మన్


వ్యాపారులతో మాట్లాడుతున్న రాజేష్

డోన్: పట్టణ నడిబొడ్డున నూతనంగా నిర్మించిన ఆధునిక కూరగాయల మార్కెట్‌లో చిరు వ్యాపారులకు దుకాణాలు కేటాయించినందున వ్యాపారాలు కొనసాగించుకోవచ్చునని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. గురువారం ఆయన నూతన మార్కెట్‌లో కల్పించిన వసతులను పరిశీలించి చిరు వ్యాపారులతో మాట్లాడారు. పాత మార్కెట్‌లో మొత్తం గుర్తించిన 71 మంది చిరువ్యాపారుకు దుకాణాలు లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. వీరికి తోడు మరో 48 మంది హోల్‌సెల్ వ్యాపారులకు కూడా స్థలాలు కేటాయించామన్నారు. చైర్మన్ వెంట కమిషనర్ డాక్టర్ జయరాం, డీఈ రసూల్, ఏఈ సురేష్, కౌన్సిలర్ మల్లికార్జున రెడ్డిలు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

డోన్: పట్టణంలోని శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తామని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జయరాం అన్నారు. పట్టణంలోని 13వ వార్డు పరిధిలో కౌన్సిలర్ దినేష్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వీధిలైట్లు, మురుగు కాల్వలు, మంచినీటి వసతుల గురించి ఆయన స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇంటి, నీటి పన్నులు సక్రమంగా చెల్లించినట్లయితే అన్ని వసతులు కల్పించేందుకు వీలు కలుగుతుందని ఆయన ప్రజలతో అన్నారు.

సత్కారం

డోన్: సికింద్రాబాద్ సెంట్ థామస్ కేథడ్రల్ సంస్థ ఆధ్వర్యంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఫౌండర్ అగస్టీన్ దండంగి నిర్వహించిన కీబోర్డు ప్లేయింగ్ కాంపిటీషన్‌లో డోన్ పట్టణానికి చెందిన మాస్టర్ ప్రవీన్ నగదాని, మాస్టర్ జోనాథన్ అవార్డులు సాధించారు. ఈ మేరకు స్థానిక క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు ఆదాం, కార్యదర్శి ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు జాన్సన్ బాబు, ఇర్మియా, పాస్టర్లు నిత్యానందం, శ్యాంసన్, మోహన్‌రావ్, రాజశేఖర్, ఇసాక్, జీవన్‌బాబు, వినోద్‌కుమార్ తదితరులు ప్రతిభచాటిన విద్యార్థులను సత్కరించారు.

ఘనంగా చౌడేశ్వరిదేవి విగ్రహ ప్రతిష్ట

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని రాఘవరాజుపల్లె గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరిదేవి ఆలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజల అనంతరం గురువారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు. ఆలయ నిర్వాహకులు రామయ్య స్వామి ఆధ్వర్యంలో ఎనిమిది మంది వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు చేసి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్త జనుల మధ్య ధ్వజ స్తంభం, అమ్మవారి విగ్రహాన్ని సాంప్రదాయబద్ధంగా ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబుళరెడ్డి, అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు వీఆర్ రామిరెడ్డి, వీఆర్ వెంకటేశ్వర రెడ్డి, రమేష్‌రెడ్డి, డోన్ కౌన్సిలర్ దినేష్‌గౌడ్ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

అవి-ఇవి

హెచ్ఐవీ బాధితులకు ఆరోగ్య పరీక్షలు

బనగానపల్లె రూరల్ : స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఏఆర్‌టీసేవల్లో భాగంగా హెచ్ఐవీ బాధితులకు ప్రత్యేక రక్తపరీక్షలు గురువారం నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ అలీహైదర్ మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి నంద్యాలలోని ఏఆర్‌టీ కేంద్రానికి హెచ్ఐవీ బాధితులు వచ్చేందుకు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బనగానపల్లెలోని ఏఆర్‌టీ కేంద్రంలో వైద్యసేవలందిస్తున్నట్లు తెలిపారు.

ఓట్ ఫర్ ఓపీఎస్ పుస్తకం ఆవిష్కరణ

డోన్ రూరల్ : పట్టణంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద గురువారం యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఓపీఎస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడులు మాట్లాడారు. కార్యక్రమంలో జన వి/్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, మండల కార్యదర్శి గోపాల్, సీనియర్ నాయకులు రామనరసప్ప, రాంభూపాల్‌రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర తిలక్.. గాడిచెర్ల

కోవెలకుంట్ల: గాడిచెర్ల హరిసర్వోత్తమరావు పేద కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించి ఆంధ్ర తిలక్‌గా పేరుగాంచారని వక్తలు కొనియాడారు. గాడిచెర్ల 64 వర్ధంతిని పురష్కరించుకుని గురువారం స్థానిక గ్రంథాలయ ఆవరణలోని రిటైర్డ్ లైబ్రేరియన్ పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు సుధాకర్, రిటైర్డ్ హెచ్ఎం నారాయణస్వామి, న్యాయవాది కుళాయి, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

డోన్ టీడీపీలో ముదిరిన తమ్ముళ్ల లొల్లి!

- 26న నంద్యాలలో జరిగిన జయహో బీసీ సభలోనే దాడి
- ఆలస్యంగా వెలుగు చూసిన వైనం
- డోన్ అభ్యర్థిగా కోట్లను ప్రకటించడంతో ముదిరిన వ్యవహారం
- బల ప్రదర్శనకు సై అంటున్న ధర్మవరం సుబ్బారెడ్డి

డోన్ : ధర్మవరం సుబ్బారెడ్డిని డోన్ టీడీపీ ఇన్‌చార్జ్‌గా నియమించినప్పటి నుంచి తమ్ముళ్ల లొల్లి మొదలైంది. కేఈ వర్గీయులు మొదటి నుంచి వ్యతిరేకిస్తూనే ఉండగా టీడీపీ అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని నియమించడంతో తమ్ముళ్ల లొల్లి ఇంకా ముదిరింది. ఈ నెల 26న నంద్యాలలో జరిగిన జయహో బీసీ కార్యక్రమం సందర్భంగా అదే పార్టీకి చెందిన నాయకులు ధర్మవరం సుబ్బారెడ్డి అనుచరుడిపై దాడికి తెగబడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బీసీ ప్రధాన కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీపై తమ ఫొటోలు లేక పోవడంమేంటంటూ వ్యతిరేక వర్గం సుబ్బారెడ్డి అనుచరుడిపై దాడికి పాల్పడినట్లు సమాచారం. ఇరవై రోజుల క్రితం వైఎస్ నగర్‌తో పాటు పట్టణంలో ఉన్న ధర్మవరం సుబ్బారెడ్డి ఫ్లెక్సీలను చించివేసిన కేసులో రిమాండ్‌కు వెళ్లి బెయిల్‌పై వచ్చిన కోట్ల వర్గీయుడు తిరిగి పట్టణం పలు చోట్ల కోట్ల కుటుంబం ఫ్లెక్సీలు వేయడంతో రెండు వర్గాల మధ్య వివాదం మరింతగా ముదిరింది. ఐదేళ్ల క్రితం టీడీపీ కార్యకర్తలను గాలికి వదిలి వెళ్లిన కోట్ల, కేఈ కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వడమేంటంటూ చంద్రబాబు తీరుపై ధర్మవరం సుబ్బారెడ్డి వర్గీయులు మండిపడుతున్నారు.

బెడిసికొట్టిన రాజీ ప్రయత్నాలు

ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ అధ్యక్షునిగా పనిచేసిన టీడీపీ సీనియర్ నాయకుడు మంగళవారం రాత్రి ధర్మవరం సుబ్బారెడ్డిని కలిసి కోట్ల అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. అయితే తనను అడిగి అధిష్టానం అభ్యర్థిని ప్రకటించలేదు కాబట్టి తన అవసరం ఎవరికీ ఉండదని ధర్మారం తేల్చి చెప్పారు. దీంతో రాజీ యత్నాలు బెడిసికొట్టాయి. అయితే కోట్ల, కేఈ వర్గీయులు 1వ తేదీన నియోజకవర్గ కేంద్రం డోన్‌లోని మధు ఫంక్షన్‌హాల్‌లో బలప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తుండగా, ధర్మవరం సుబ్బారెడ్డి 2వ తేదీన టీడీపీ కార్యాలయంలో భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఏదిఏమైనా డోన్ టీడీపీలో తమ్ముళ్ల అసమ్మతి లొల్లి తీవ్రమైంది.

పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి


పోస్టర్లు విడుదల చేస్తున్న ఎంపీపీ చల్లా

అవుకు: ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించాలని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రం అవుకు ఎంపీడీఓ కార్యాలయ భవనంలో పోస్టర్‌ను ఎంపీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా 37 పోలియో బూత్‌లను, ఒక మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు వినోద్‌కుమార్, యమున, ఏఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ శ్రీధర్‌రావు, వైద్య ఇబ్బంది పాల్గొన్నారు.